సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
శనివారం, జూన్ 29, 2024
డిజిటల్

- కాంగ్రెస్ బీఫాంపై గెలిచినవారికే మంత్రివర్గంలో చోటు
- క్యాబినెట్ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడిపై ఒకేసారి నిర్ణయం
- ఎన్నికల్లో ఓడిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వం
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం




# ఆయారాంలకు పదవుల్లేవ్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రభ, (న్యూ ఢిల్లీ) : కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్న నేతలకు మంత్రి పదవులు ఇచ్చేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీ ఫాంపై గెలిచిన అభ్యర్థులకు మాత్రమే క్యాబినెట్ విస్తరణలో స్థానం లభిస్తుందని స్పష్టంచేశారు. సీఎం శుక్రవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓడిన వా రికి నామినేటెడ్ పదవులు ఇవ్వబోమని స్పష్టంచేశారు. నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష ఎంపికపై పార్టీ పెద్దలు చర్చలు జరుపుతున్నారని తెలిపారు. రెండింటిపై తుది నిర్ణయం ఒకేసారి తీసుకుంటారని చెప్పా రు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలి? ఎవరికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి? అనేది నిర్ణయిస్తారని వెల్లడించారు.

సామాజిక కోణంలో పీసీసీ ఎంపిక ఉంటుందని, మహిళలకు ఇచ్చినా బాగానే ఉంటుందని అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌ల పోస్టింగ్స్ నిబంధనల మేరకే జరుగుతాయని స్పష్టంచేశారు. రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని సీఎం తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీకి ఆదాయం పెరిగిందని సీఎం రేవంత్ చెప్పారు. ప్రభుత్వం ప్రతినెల రూ.350 కోట్లు చెల్లిస్తున్నదని వివరించారు. దీంతో నిర్వహణ నష్టాలు తగ్గాయని, ఆక్యుపెన్సీ 30 శాతం నుంచి 80 శాతానికి పెరిగిందని వెల్లడించారు. గత అప్పులతో సంబంధం లేకుండా చుస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నదని చెప్పారు.

ధరణిలో ఉన్న లోపాలు సరిచేసే పనిలో ఉన్నామని, పేరు మార్పుపై తర్వాత ఆలోచిస్తామని అన్నారు. భూముల రికార్డులను కంప్యూటరైజ్డ్ చేయాలా? గతంలో మాదిరిగా మాన్యువల్ పద్ధతి పాటించాలా? అనేది అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల తర్వాత మండలాలు, రెవెన్యూ డివిజన్ల మార్పుపై కమిషన్ నియమిస్తామని వెల్లడించారు. రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నదని, రూ.లక్ష కోట్ల వరకు పెండింగ్ బిల్స్ ఉన్నాయని వివరించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు నెలకు రూ.6,500 కోట్లు కట్టేవారని, ఇప్పుడు నెలకు రూ.7వేల కోట్లు అప్పులు కడుతున్నామని చెప్పారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

# ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వేణు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా "ఏక్ పెడ్ మా కా నామ్" (అమ్మ పేరిట ఒక మొక్కను ) నాటాలని ఉద్దేశంతో బిజెపి నాయకులకు, కార్యకర్తలకు మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ... ఈ నెల 5 వ తేదిన ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరిట ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని బుద్ద జయంతి పార్కు లో ఒక రావి మొక్కను నాటారనీ తెలిపారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా "ఏక్ పెడ్ మా కా నామ్" అమ్మ పేరిట ఒక మొక్కను నాటే కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా ప్రతి బీజేపీ కార్యకర్త ఒక మొక్క నాటాలని పార్టీ సూచించిందన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజా గౌడ్, మండల అధ్యక్షుడు ప్రకాష్ పటేల్, లింగం నరేష్, రాజశేఖర్ రెడ్డి, బజరంగ్, వెంకట్ గౌడ్, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి మక్కయ్య, అశోక్, జగదీష్,భారత్ సాయి, నయిమోద్దీన్, బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మాజీ స్పీకర్ ను కలిసిన దళిత సంఘాల నాయకులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ కోటగిరి మండల దళిత సంఘాల నాయకులు బాన్సువాడ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన అతిధి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులందరూ శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ.. కోటగిరి ఉమ్మడి మండలాల పలు గ్రామాల దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు కోరారు. గ్రామాలలోని సంఘాల భవనాలకు ప్రత్యేక నిధులు కేటాయించి భవన నిర్మాణాలను చేపట్టాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు గైక్వాడ్ రాము, కన్నం సాయిలు, హస్గుల విజయ్, పేగ్గు లాలయ్య, తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు ఆల్బెండోజోల్ మాత్రలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నేషనల్ డివార్మింగ్ డే కార్యక్రమంలో భాగంగా జాతీయ నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కోటగిరి మండలంలోని ఉన్న కళాశాలలో ,గ్రామాలలో పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రైవేట్ పాఠశాలలో పిల్లాలందరికి ఆల్బెండోజోల్ మాత్రలు విద్యార్థులకు, చిన్న పిల్లలకు పంపిణీ చేసినట్లు ఆరోగ్య విస్తరణ మండల అధికారి గోవర్దన్ తెలిపారు. మాప్ అప్ డే రోజున 1498 మంది పిల్లలకు పంపిణీ చేశామన్నారు. ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడీ కేంద్రంలో, ఆశ కార్యకర్తల వద్ద మాత్రలు లభిస్తాయన్నారు. మండల, గ్రామ పిల్లల తల్లి దండ్రులు, ప్రజలు ఈ అవకాశం వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్ స్టాఫ్ నర్స్ రాణి, సూపర్వైజర్ జ్యోతి,ఆరోగ్య సిబ్బంది రోజా శ్రీదేవి ప్రమీల ఆశ వర్కర్లు అనిత సంగీత అక్తరి, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయినియుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఇండోర్ స్టేడియం పనులు పరిశీలన ఎమ్మెల్యే కేపీ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ లో కొనసాగుతున్న ఇండోర్ స్టేడియం పనులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ కాలనీలా అభివృద్ధి కోసం గతంలో కేటాయించిన ఖాళీ స్థలాలలో ఇండోర్ స్టేడియం, పార్కుల అభివృద్ధి వంటి పనులను చేపట్టడం ద్వారా కాలనీవాసులతోపాటు క్రీడాకారులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో చేపట్టవలసిన పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, యూసుఫ్, ప్రభాకర్, ఎస్ ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిటికే శ్రీనివాస్ రావు, మల్లికార్జునరావు, బాబి, పూర్ణచందర్ గుప్త, శేష చారి, భాస్కర్ రెడ్డి, టీ.అనిల్, రమణ గణేశన్, రామకృష్ణ, దుర్గా రావు, కిరణ్, రాజు, హరిబాబు, వర్మ, రామస్వామి, వేణు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### కొలను హనుమంత్ రెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ ఉషోదయ టవర్స్ చెందిన సత్యనారాయణ కుమారుడు సుదీప్ గత కొన్నిరోజులుగా గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. చికిత్స చేసుకోవడానికి కూడా ఆర్థికంగా లేకపోవడంతో కుత్బుల్లాపూర్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి హనుమంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- రూ సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరు చేయించారు. బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనంతరం ఎల్ఓసి పత్రాలను సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, మాజీ కౌన్సిలర్ రషీద్, సిద్దయ్య, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, గాదె వినోద్, ఎండీ రజాక్, అమెర్, దినేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



# బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద రెండు ప్రమాదాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ వద్ద రెండు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా , మారుతి సుజీకీ ఇకో వెహికిల్ డ్యామేజీ అయ్యింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం అర్ధరాత్రి సమయంలో కామారెడ్డి నుంచి మేడిపెల్లి లోనీ వెలుగు దినపత్రిక ప్రింటింగ్ ఆఫీస్ కు వెళ్తున్న మారుతి సుజీకీ ఇకో వెహికిల్ మార్గ మాధ్యలోని కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ వద్ద నిజామాబాద్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ఘటనలో మారుతి సుజీకీ ఇకో వెహికిల్ డ్యామేజీ కాగా, డ్రైవర్ ప్రశాంత్ కు స్వల్ప గాయాలయ్యాయి. అలాగే శుక్రవారం ఉదయం మున్సిపల్ ట్రాక్టర్, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో మున్సిపల్ లేబర్ మల్లయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. కాగా.. బస్టాండ్ ఇన్ గేట్ వద్ద హైవే డివైడర్ల మధ్యలో పెరిగిన చెట్లతో రోడ్డు మీద వాహనాల రాకపోకలు స్పష్టంగా కనిపించక తరుచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యి. ప్రమాదాల నివారణ కు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు, ప్రజలు విన్నవిస్తున్నారు.





# గ్రామకంఠంలో ఇండ్లకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దు

## ఎమ్మెల్యేకు కోల రవీందర్ వినతి



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** నియోజకవర్గ పరిధి లోగల సుమారు ఐదు శివారు గ్రామల గ్రామ కంఠంలో ఉన్న ఇండ్లు, ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దని సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ శివారు గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోగల వందలాది గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని, అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరి ధిలోగల సుమారు ఐదు శివారు గ్రామలు కూడా సరియైన అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. అంతేకాకుండా ఇక్కడ నివసిస్తున్న వారియొక్క మర ణించిన తాతలు, తండ్రుల పేరున ఉన్న ఇండ్లు, ఇండ్ల స్థలాలు తమ పేరున రిజిస్ట్రేషన్ కాకపోవడం మూలన ఇప్పటివరకు మరణించినవారిపేరుమీదనే పన్నులు చెల్లిస్తున్నామన్నారు. తాము ఇక్కడి స్థలాలలో నిర్మాణాలు చేపట్టేందుకు జిహెచ్ఎంసి,పురపాలక సంఘాలు మరియు కార్పోరేషన్లు కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని వాపోయారు. అంతేకాకుండా ఇక్కడి రెవెన్యూ అధికారులు గ్రామ కంఠ ధ్రువీకరణ పత్రాలుగానీ, కుటుంబ సభ్యత్వ ధ్రువీ కరణ పత్రాలు కానీ ఇవ్వడం లేదని అన్నారు. ఇక్కడి ఇండ్లు ఇండ్ల స్థలాలకు బ్యాంకువారు రుణాలు ఇవ్వ డంలేదని,రిజిస్ట్రేషన్ శాఖ వారు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తాము ఇండ్లు నిర్మించుకునేందుకు అధిక వడ్డీతో ప్రైవేటు అప్పులు తీసుకొని,లేదా ఉన్న నాలుగైదు గుంటల భూమిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకుంటే జీహెచ్ఎంసీ 100శాతం ఇంటి పన్ను అధికంగా వేస్తున్నారని వాపోయ్యారు. కాబట్టి ఇక్కడి ఇండ్లు,ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దని కోరారు. తాము ఎదు ర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి శివారు గ్రామ ప్రజలకు మేలు చేయాలని కోల రవీందర్ ముదిరాజ్ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రావు, బుచ్చిరెడ్డి, సంబంధిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా మాజీ ప్రధాని
## పీవీ జయంతి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** మాజీ ప్రధాని ఆర్థిక రంగ సంస్కరణలకు ఆధ్యుడు బహుభాషా కోవిదుడు తెలుగు జాతి ముద్దుబిడ్డ భారతరత్న స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు 101వ జయంతిని కోరుట్ల నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడీ భవన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు కోరుట్ల మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతమ్ రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లు పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎంబేరి నాగభూ షణం, మ్యాకల నర్సయ్య, మోర్తాడ్ లక్ష్మీనారా యణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, దండవేని వెంకట్, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, చిలువేరి విజయ్, గడేల అశోక్, తెడ్డు విజయ్, సమీర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సొంత డబ్బులతో బోర్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల పరిధిలోని జల్లాపల్లి ఫారంలో మండల మాజీ కో ప్షన్ మెంబర్ స్వగ్రామంలో ఆయన సొంత డబ్బు లతో మంచినీటి కోసం బోరు వేయించారు. ఆయ న మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామమైన జల్లాపల్లి ఫారంలో గ్రామస్తుల నీటి దాహం తీర్చేందుకు బోరు వేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## పీవీ ఘన నివాళి

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం భారత దేశ మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. అనంతరం పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ (టోనీ)తో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం ఎలా ఉంది?

## వృద్ధాశ్రమం, అంగన్వాడీ సెంటర్ పరిశీలించిన కలెక్టర్

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** 'మీ ఆరోగ్యం ఎలా ఉంది? సౌకర్యాలు ఎలా ఉన్నాయి? భోజన వసతి ఎలా ఉంది?' అంటూ వృద్ధులను ఆరా తీశారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని వృద్ధుల ఆశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఆశ్రమంలోని వంటగది, స్టోర్ రూం, డైనింగ్ హాల్, ఆటలను ఆడుకునే గదిని పరిశీలించారు. అనంతరం వృద్ధులను ఆత్మీయంగా పలుకరించారు. వారి గదిలో కూర్చొని యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

**అంగన్వాడీ కేంద్రం పరిశీలన**

బద్దెనపల్లిలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సీడీపీఓ అలేఖ్య పాల్గొన్నారు.





# పారిశుద్ధ కార్మికుడికి రోడ్డు ప్రమాదం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మితిమీర వేగంతో అజాగ్రత్తగా కారు నడిపి రోడ్డు పక్కన విధులు నిర్వహిస్తున్న పరిశుద్ధ కార్మికుని ఢీ కొట్టి తీవ్రంగా గాయపరిచిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసు కుంది. గాజులరామారావు సర్కి ల్ పారిశుద్ధ విభాగంలో కార్మికుడిగా శాంతారా వు పనిచేస్తున్నాడు ఇందులో భాగంగా రోజువారిగానే గణేష్ నగర్ రోడ్డు పక్కన ద్విచక్ర వాహనం షోరూమ్ ఎదురుగా చెత్త సేకరణ చేస్తున్నారు. ఈ క్రమంలో ఐడి పివెల్ నుంచి చింతల్ వైపు క్యాబ్ అజాగ్రత్తగా వేగంగా నడుపుతూ కార్ డ్రైవర్ నాగాంజ నేయ పారి శుద్ధ కార్మికుడు శాంతారావును బలంగా ఢీకొట్టాడు. దీంతో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు గాయప డిన కార్మికుడు శాంతారావును స్థానికులు ఆసుపత్రికి తరలిం చారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ను జీడిమెట్ల పోలీసులు తీసుకున్నారు. కార్మికుడు రెండు కాళ్లకు తీవ్రంగా గాయాలు కాగా ప్రస్తుతం ఎర్రగడ్డ ఈఎస్ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని సమాచారం.





## రైతులను బెదిరిస్తున్న రైల్వే అధికారులు

**తెలంగాణ ప్రభ,(తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలం నర్సింహులపల్లి గ్రామంలో 168, 169 సర్వే నంబర్ లలో 10 ఎకరాల భూమిలో రైల్వే లైన్ కోసం రెవిన్యూ అధికారులు 4 ఎకరాల భూమిని సేకరించి చెక్కులు పంపిణీ చేశారు. కానీ 168 సర్వే నంబర్ లో ఉన్న 3 బావులు, 1 బోర్వెల్ చెక్కులు రెవెన్యూ అధికా రులు ఇవ్వడం లేదని వాటి కోసం ఎమ్మార్వో , ఆర్డిఓ ఆఫీస్ ల చుట్టూ 6 నెలలుగా తిరుగుతు న్నామని ఎమ్మార్వో ని కలిస్తే ఆర్డిఓ ని ఆర్డిఓ ని కలిస్తే ఎమ్మార్వో అని కలవమంటున్నారని రైతులు తెలిపారు. గురువారం రోజున రైల్వే అధికారులు మా భూమిలో పనులు మొదలు పెట్టారని బావులు, బోర్వెల్ డబ్బులు ఇవ్వకుండా పనులు ఎలా మొదలు పెడతారని రైతులు ప్రశ్నిస్తే రైల్వే అధికారులు నానా బూతులు తిడుతూ మీపై పోలీసు కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే తమ పనులు కొనసాగించాలని రైతులు డిమాండ్ చేశారు.

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ





# వావ్.. అనసూయ

అనసూయ ఎప్పటికప్పుడూ తన తాజా ఫొటోలను తన సామాజిక మాధ్యమంలో పెడుతూ అభిమానులని అలరిస్తూ ఉంటుంది. ఒక బ్లూ అవుట్ ఫిట్ లో అనసూయ చక్కటి ఫొటోలను ఇప్పుడు తాజాగా పోస్ట్ చేసింది. 'సర్కార్ సీజన్ 4' కోసం సమాయత్తం అవుతున్నాను అని చెపుతూ అందుకో సమని తయారయినట్టుగా ఫొటోలను పెట్టింది. ఈ ఫొటోలపై నెటిజన్స్ తమ కామెంట్స్ పెడుతున్నారు. అనసూయ ఎంతో అందంగా ఉందని, అలాగే ఎప్పుడూ ఉండాలని కొందరు కామెంట్స్ పెట్టారు. అలాగే నెటిజన్స్ ఎంతోమంది ఆమె ఫొటోలకి ఫిదా అయిపోయారు. అందులో ఒక నెటిజెన్ అయితే ఏకంగా ఒక షాకింగ్ కామెంట్ పెట్టారు. ఇంతకీ ఆ నెటిజన్స్ చేసిన కామెంట్ ఏంటంటే, 'లవ్ దోజ్ తైస్' అని పెట్టారు. మరికొందరు నెటిజన్స్ ఈ ఫొటోలు చాలా బాగున్నాయి అని చెప్పారు. 'మీరు ఎప్పుడూ ఇలాగె రెడీ అవ్వండి' అని ఇంకో నెటిజెన్ కామెంట్ చేశారు.

